# వాసిరెడ్డి సీతాదేవి

## పానీ ఆరహా

"ఈ ప్రకారంబుగా-శివకేశ బంధిత అయిన గంగాభవాని భువికి దిగుతున్న సమయంబున భగీరథుని మనస్సు ఎలాగున్నదయ్యా అంటే—"

కంచు గంటలా మ్రోగుతున్న శంకర శాస్త్రిగారి కంఠం అకస్మాత్తుగా ఆగిపోయింది.

నల్లకుంటలోని శంకరమఠంలో శంకర శాస్త్రిగారి పురాణ శ్రవణం చేస్తున్న భక్తులు అలలు అలలుగా లేచి నిలబడ సాగారు.

"భక్తులారా! మరికొంతసేపు ఓపిక పట్టండి. గంగావతరణం పూర్తి కావచ్చింది. భగీరథుని సంకల్పాన్నీ, కార్య దీక్షనూ, మరొకసారి గుర్తు చేసుకొని, మరో పది నిముషాలు కూర్చోండి. ఆ సాంతం పురాణం వినని దోషం మీకూ, పురాణ పఠనం పూర్తి చెయ్యని పాపం నాకూ అంటకుండా ఉండాలంటే..."

మైకులో వినిపిస్తున్న శాస్త్రిగారి కంఠం— "పానీ ఆరహా! పానీ ఆరహా! భాగో! భాగో!" అని అరుస్తూ పరుగులు తీస్తున్న జనం రొదలో కలిసి పోయింది. శాస్త్రికి ఎదురుగా ఉన్న జన సమూహం ఉప్పెనలా శంకర మఠం గోడల మీది నుంచి పొంగింది. గేటు దగ్గర తొక్కిసలాట. ఆడ-మగా తేడా లేదు. చిన్నా-పెద్దా తారతమ్యం లేదు. ఉన్నది ఒక్కటే. అది ప్రాణ భయం. మనిషి మీద నుంచి మనిషి నడిచి పోతున్నాడు. జారిన పైటలు-పరుగులు తీస్తున్న పంచలు-పిల్లల ఏడ్పులు-ఆడవాళ్ళ ఆర్తనాదాలు-పెద్ద వాళ్ళ హాహాకారాలు! శాస్త్రిగారి చెవులు చిల్లులు పడ్తున్నాయి.

శాస్త్రిగారికి తల తిరిగినట్టయ్యింది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. కాళ్ళు





పట్టు తప్పుతున్నాయి. యాంత్రికంగా లేచి నిలబడ్డాడు.

ఆశ్చర్యం!

తనకే తెలియదు తనెప్పుడు నిలబడ్డాడో!

ఏమిటీ ప్రళయం?

ఏమిటీ ఉత్పాతం?

ఇది తన పురాణ మహిమా? నిజంగా గంగా మాత ఆకాశం నుంచి భూమి మీదకు దుముకుతోందా?

అప్రయత్నంగానే శాస్త్రిగారు తల పైకెత్తి చూశారు.

ఆకాశం నిర్మలంగా కన్పించింది. అక్కడక్కడ మబ్బులు కమ్ముతున్నట్టున్నాయి.

వాతావరణంలో మసకలు కమ్ముతున్నాయి.

శివుని జటా జూటం నుండి దుముకుతున్న గంగాభవాని ఏదీ? ఎక్కడా కన్పించడం లేదే?

మరి! ఈ జనం! ఈ తొక్కిసలాట! ఈ అరుపులు, పరుగులు, కేకలు, ఎందుకు?

"సంభవామి యుగే-యుగే!" అది ఇప్పుడే జరుగుతోందా?

"ఓ శాత్తుర్లూ! ఏందయ్యా! గట్లనే నిలబడ్తివి! ఉరుకుండ్రీ!" యాదగిరి శాస్త్రిని ముందుకు తోశాడు.

"ఏమైంది యాదగిరీ?" శాస్త్రి కంఠం పెగుల్చుకొని అడిగాడు.

"కట్టా టూట్ గయా! పానీ ఆరహా! భాగో!" బయట నుంచి కేకలు.

"గట్లనే నిలబడ్తివి! ఉరుకురీ!"

"కట్టా పుట్టా అంటే ఏంది యాదగిరీ? ఇంతకీ ఏమైంది?"

"గండిపేట చెరువు కట్ట తెగిందట. నీళ్ళొస్తున్నాయ్! బేగి ఉరుకు" అంటూ యాదగిరి ముందుకు పరుగు తీశాడు. శాస్త్రిపిలుస్తున్నాడు యాదగిరి వెనకేపరిగెత్తేప్రయత్నంచేస్తూ. యాదగిరి వెనక్కి తిరిగి చూడటం లేదు.

"హారి భగీరథుడా!" అరిచాడు శాస్త్రి. "హారి భగవంతుడా!" అన్నాననే అనుకొన్నాడు. ఆయనగారి బుర్రలో గంగావతరణ ఘట్టం ఇంకా మెదులుతోనే ఉందికాబోలు! భగవంతుణ్ణి స్మరించ బోయిన శాస్త్రికి భగీరథుడే గుర్తొచ్చాడు.

రోడ్డుమీద రొప్పుతూ రోజుతూ పరుగులు తీస్తున్న శాస్త్రికి ముందు ఉరుకుతున్న యాదగిరి కనుమరుగైపోయాడు. పక్క వీథుల్లోనుంచి, సందుల్లో నుంచీ జనం రోడ్డు మీదకు పరుగులు తీస్తున్నారు. వెనకనుంచి వస్తున్న లారీలోని జనం- "పానీ! ఆరహా! కట్టా, టూట్ గయా! భాగో! భాగో!' అని అరుస్తున్నారు.

ఆ కేకలకూ, అరుపులకూ శాస్త్రి గారి పరుగు వేగం అందుకొన్నది. విద్యానగర్ దాటి పోయింది. యూనివర్సిటీ దాటింది. శాస్త్రిగారు పరుగు తీస్తూనే ఉన్నారు. చీకట్లు ముసురు కొస్తున్నాయి. శాస్త్రి పరిగెత్తుతూనే ఉన్నాడు. పక్కనుంచి తెల్ల అంబాసిడర్ కారు దూసుకు పోయింది. ఆ కారు డాక్టరు గారిదని గుర్తించాడు శాస్త్రి. ఆ డాక్టర్ ఇంట్లో ఆయన ఎన్నో నోములూ, వ్రతాలూ చేయించాడు. ఆ డాక్టరు పెళ్లాం బిడ్డల్ని కార్లో వేసుకుని సురక్షిత ప్రాంతాలకు పారి పోతున్నాడు,

"అయ్యా! డాక్టర్‌గారూ!" శాస్త్రి చేసిన ఆక్రందన ఆ డాక్టర్‌కు విన్పించలేదు. విన్పించినా ఈ బడుగు బ్రాహ్మడి కోసం అగుతాడా?

"అబ్బా!"

శాస్త్రికి ఎదురుదెబ్బ తగిలింది. బొటనవ్రేలు చిట్లింది. అప్పుడుగాని శాస్త్రిగారు తనకాళ్ళకు చెప్పుల్లేవని గ్రహించలేదు. తన చెప్పులు? అవును వాటిని తను ఆ వ్యాసపీఠం దగ్గిరే వదిలేశాడు. పై పంచ కూడా వదిలేశాడు.

చెమటలు - ముచ్చెమటలు. నుదుటి విభూది రేఖలు చెరిగి పోతున్నాయి. ఛాతీమీదా, దండల మీదా ఉన్న విభూది రేఖలు చెమటతోపాటు కారి పోయాయి. ఎగశ్వాస! దిగశ్వాస! నోరు తెరిచే పరిగెత్తుతున్నాడు శాస్త్రి.

పిప్పళ్ళ బస్తాలా ఉండే ఆయన బొజ్జ నీళ్లు నిండిన తోలు సంచిలా పైకీ కిందకూ కదులుతోంది. లోపల ఏదో "బొళుకు బొళుకు" మని అంటోంది.

ఉండీ ఉండీ చల్లటి గాలి వంటిని తాకుతున్నట్లుగా అన్పించింది శాస్త్రికి.

ఈ గాలి! అవును! అదేగాలి! నీటి మీది నుంచి వీచే గాలి! అయి పోయింది! అంతా అయిపోయింది! జల ప్రళయం ముంచుకొస్తూంది. పురానా పూల్ కొట్టుకు పోయింది. నాంపల్లి మునిగి పోయింది. పాత బస్తీ వాళ్లు చార్‌మినార్ ఎక్కి ప్రాణాలు కాపాడు కొంటారు. అదీ మునిగిపోతే? అమ్మో! ఇంకేముంది? హైదరాబాద్ అలనాటి ద్వారకాపురి అయిపోతుందా?

మూసీ వరదల్లోమూడు వందలమంది ప్రాణాలనుకాపాడిన ఆచెట్టు యింకా అక్కడే ఉంది. మునిగిపోయిన వాళ్ళ లెక్క? అదిఎవరూ చెప్పలేదు. తను చిన్నప్పుడు వరద గోదావరి పొంగు చూసాడు. దివిసీమలో తాటిచెట్ల తలలునరికినఉప్పెనగురించివిన్నాడు.

జలప్రళయం! ప్రకృతిలోని భీభత్సా లన్నింటినీ తలదన్నే భీభత్సం జల ప్రళయం. అందుకే యుగాంతంలో జలప్రళయం వస్తుందన్నారు.

సర్వేసర్వత్రా జలమయం-జలార్ణవ మైన వసుంధర-వటపత్రశాయి-శతసహస్ర కోటి పిశాచాలు ఒక్క సారిగాఅరిచినట్టు కారుహారన్ విన్పిం చింది. ఆలోచిస్తూ పరిగెత్తుతున్న-పరిగెత్తుతూ ఆలోచిస్తున్న- శాస్త్రి రోడ్డుమీద ఎగిరిపడ్డాడు. కొద్దిలో బతికి బయట పడ్డాడు. దాదాపు అది అతన్ని ఒరుచుకుంటూరాచుకుంటూనే పోయింది.

శంకర శాస్త్రిగారు ఇంకా పరిగెత్తు తూనే ఉన్నారు.అది పరుగో-నడకో-పాకుడో-దొల్లుడో చెప్పడం కష్టం! అయిన శాస్త్రిముందుకే పోతున్నాడు. దూరంగా, దూరదూరంగా సాగి పోతూనేవున్నాడు.

"పానీఆరహా! భాగో! భాగో! నీళ్ళొ స్తున్నాయి! పారిపొండి!" ఈసారి ఆ మాటలు శాస్త్రిచెవుల్లోనుంచికాదు. బుర్రలో నుంచి విన్పిస్తున్నాయి. బయటినుంచి కాదు, లోపలినుంచే విన్పిస్తున్నాయి.

చల్లగా,మెల్లగా, జరజరా, చరచరా, నంగనాచిలా, తుంగబుర్రలా, దొంగ ముండలా, కొండ ముచ్చులా నీరు శాస్త్రి కాళ్ళను చుట్టేసింది.

పాదాలు మునిగాయి. మునిగి పోతు న్నాయి! మోకాళ్ళు దాటి కొండ శిలు వలా గుండెను చుట్టేసింది. పాములా గొంతును పెనవేసుకొన్నది. సుళ్ళు తిరుగుతూ నోటినిమింగి, ముక్కును వాసన చూస్తున్న గంగమ్మ తల్లిని చూసి శాస్త్రిగారు ఏమన్నారయ్యా అంటే-

వినండి! "ఒసే దెయ్యమా! ఆగు!" పాపం శమించుగాక! ఇంకా ఏమన్నారయ్యా అంటే-"ఒరే బైరాగి వెధవా! ఒరే పాములోడా! ఆ గంగ ముండను అదుపులో పెట్టు కోరా! అదుపు తప్పిన ఆని మళ్ళీ వంశంతోకి రాదురా!"

శంకరశాస్త్రి ఉక్కిరిబిక్కిరి అయిపో తున్నాడు. నీటిలో మునిగిపోతున్న భయం, అతని మనసునూ శరీరాన్ని చుట్టివేసింది.ఎలా పరిగెడుతున్నాడో ఎటు పరిగెడుతున్నాడో తెలియని స్థితిలో ఎదురుగా ఓ గుట్ట కన్పిం చింది. శాస్త్రి రోడ్డుదాటి గుట్టకేసి పరుగు తీశాడు.

కొండ గుట్ట సగంవరకూ ఎక్కిన శాస్త్రి కాళ్ళు పట్టుతప్పాయి. బోర్లా పడ్డాడు. లేవడానికిప్రయత్నించాడు. సాధ్య పడలేదు. కిందకు చూశాడు. పర్వాలేదు. తను ఎత్తున వున్నాడు. నీళ్ళు ఇంత ఎత్తుకురావు! తన జాతకంలో రాసిపెట్టిన నీళ్ళగండం

ఇదేనేమో! అమ్మయ్య! గండం గడిచింది. మరో పాతికేళ్ళ వరకూ తనకు ఢోకాలేదు. అలా అని తన జాతకంలో స్పష్టంగా రాసి వుంది. శాస్త్రిగారి మనసు తేలికపడింది. బుర్రలో అలుముకున్న భయం తాలుకు మబ్బులు విచ్చిపోయాయి. జరిగిందేమిటో గుర్తు చేసుకోగానే గుండెవచ్చి గొంతుకు అడ్డు పడినట్టుగా అయింది.

"బాబూ!" దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు. దిక్కులు చూసాడు. చిమ్మ చీకట్లు! మనిషి అలికిడిలేదు.

"ఒరే నాయనా! కుమారస్వామీ!" కొండ ప్రతిధ్వనించింది. కాని శాస్త్రిగారి మనవడు చిరంజీవి కుమారస్వామి పలకలేదు. ప్రాణ భీతితో తను చేసిందేమిటో తెలిసింది. ఏడేళ్ళ మనవడ్ని వదిలేసి ప్రాణం మీది తీపితో అప్రయత్నంగానే పరుగులు తీశాడు. తన ప్రాణం కాపాడుకోవడానికి పరుగులుతీశాడు. శంకరశాస్త్రి కళ్ళముందు శంకర మఠంలో జనం తొక్కిసలాట మెదిలింది. ఆబోతుల కాళ్ళకింద నలిగిపోతున్న లేగదూడలు.

"ఓ శంకరా! శంకరా!"

శంకరశాస్త్రి గుండె బరువెక్కిపోతోంది. గొంతు తడారిపోయింది. నాలుక పిడచ కట్టుకుపోయింది.

## నేటి రాజకీయవేత్తలు

చదువురాని ఒక పెద్ద మనిషి ఎమ్మెల్యే అయ్యాడు. తాను అధ్యక్షత వహించే ఒక సమావేశానికి గొప్ప కోసం తన భార్యను కూడా తీసుకెళ్ళాడు.

"సోదర సోదరీమణుల్లారా......!" అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించబోయాడు ఎమ్మెల్యే. ఇంతలో అతని భార్య లేచి నించొని "ఆగండి, నేను మీభార్యను. సోదరినెలా అవుతాను?" అని ప్రశ్నించింది. వెంటనే ఎమ్మెల్యే- "సోదర సోదరీ మణుల్లారా మరియు భార్యామణుల్లారా" అన్నాడు.

## బాధ ?

పిచ్చయ్య పిచ్చాసుపత్రి నుండి విడుదల అయ్యాడు. రోజూ ఏదో ఆలోచనలతో బాధపడుతూ ఉండడం గమనించి పొరుగింటి ఆసామీ- "పిచ్చాసుపత్రి నుండి విడుదల అయినందుకు సంతోషించక, ఎందుకీ బాధ?" అనడిగాడు.

"పిచ్చాసుపత్రిలో నేను అల్లూరిసీతారామరాజునని చెప్పుకునేవాడిని. ఇపుడలా చెబితే నమ్మేవారు లేరు కదా?"

వంట్లోని నీరంతా చమటగా కారి పోయింది.
"దాహం! దాహం!"
తను భరించలేడు. లేవాలి. దాహం తీరాలి.
శంకర శాస్త్రి లేవడానికి ప్రయత్నిం చాడు. ఒక్క కాలు మాత్రమే లేచింది! రెండోది లేవదేం? తొంటి జారిపోయింది! అవును! తాను కొండఎక్కుతున్నప్పుడు పడ్డాడుగా! ఇహ ఇక్కడ్నుంచి తను కదల లేడు. గొంతెండి పోతున్నది. "దాహం! దాహం!" వెర్రిగా అరు స్తున్నాడు.
అరిచిన కొద్దీ గొంతెండిపోతున్నది. అందుబాటులో గుక్కెడు నీళ్ళులేవు. రెండు చేతులతో తడిమాడు. ఎండకు కాగిన కొండరాళ్ళు చేతు లకు వేడిగా తగిలాయి.
ఇంత చెమ్మ దొరకదా? ఒక్క రెమ్మలో ఉండే చెమ్మ దొరికినా చాలు!
దాహంతో శాస్త్రి ప్రాణం విలవిల లాడుతోంది.
క్షణాలు యుగాలుగా గడిచిపోతు న్నాయి. యుగ యుగాలుగా నీటి కోసం పరితపిస్తున్నలాంటి భావం, ఆర్తి- ఏదో శంకరశాస్త్రి మనసును ఆవహించింది. కుమారస్వామి తలపుకొచ్చాడు. తాత ముత్తాతల్ని స్వర్గానికి పంపిన భాగీరథుడిలా, ఇప్పుడు తన మనవడు ఉంటే-తన ఆర్తిని-తన దాహాన్ని తీర్చేవాడు. కాని....
శరీరం దహించుకు పోతున్నది శాస్త్రికి.
"దాహం! దాహం! ఓ భగీరథా! గంగను రప్పించు" గంగావతరణం జరగాలి. తనదాహం తీరాలి. పొంగిన వరద గోదావరిని అవపోసన బట్టి ఒక్క గుక్కన తాగేస్తాడు! అప్ప టికి గాని తనదాహం తీరదు.
గంగమ్మ తల్లీ రా!
కృష్ణమ్మా రావే!
శంకర శాస్త్రిగారు స్పృహతప్పి పడిపోయాడు. తెల్లవారు ఝామున కురిసిన కుంభవృష్టికి కొండ మీది నుంచి కిందికి జారి రోడ్డువారన పడివున్న, శాస్త్రిగారి శవాన్ని, మునిసిపాలిటీ వాళ్ళుఎత్తివేయాలా- లేక- పోలీసువాళ్ళు ఎత్తివేయాలా- అన్నది తేలక-ఇంకా అక్కడే అలాగే ఉంది.
ఇది ఆనాటి కథ కాగా—
ఈనాడు శాస్త్రిగారి తద్దినం పెట్టడా నికి నల్లాలో గండిపేట నీళ్ళొ రాలేదు.